

15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలి

- స్పందనలో ఆంధ్రా సర్పంచుల సమైక్య సంఘం అర్జీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కేంద్ర ప్రభుత్వం నుంచి సర్పంచులకు అందాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు రూ.2010 కోట్ల బకాయిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని ఆంధ్ర రాష్ట్ర సర్పంచుల సమైక్య సంఘం ఆంధ్ర రాష్ట్ర సర్పంచ్ల సమైక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లు విజయకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందనలో వారు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధీనంలోనే గ్రామ సచివాలయాలు కార్యకలాపాలు జరపాలని, వాలంటీర్లు సిబ్బంది సర్పంచులు ఆధీనంలోనే ఉండాలనారు.సర్పంచులకు ఇస్తున్న వేతనాన్ని రూ.3 వేలు నుంచి రూ.15 వేలకు పెంచాలని, సచివాలయాలపై వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ ఖాతాలో వెయ్యాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లాలో గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అన్నదాతకు అష్టకష్టాలు



సామర్లకోట మండలం ఉండూరులో తడిసి ముద్దైన ధాన్యాన్ని బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న రైతులు

- ద్రోణి ప్రభావంతో భారీ వర్షాలు
- చి'వరి'లో నేలకొరిగిన పంట
- మళ్లీ తడిచిన ధాన్యం రాశులు
- కాపాడుకునేందుకు నానా పాట్లు
- సామర్లకోటలో అత్యధిక వర్షపాతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మే నెల ఎండలు మండే వేళ అకాల వర్షాలతో జిల్లా వాసులు సేద తీరినా అన్నదాతలకు మాత్రం అష్టకష్టాలు తప్పడం లేదు. ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా సోమవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రబీ వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సమ యంలో అకాల వర్షాల వల్ల ధాన్యం రైతులు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. సామర్లకోట, పిఠాపురం, కాకినాడ రూరల్, కాజులూరు, తాళ్లరేవు, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, కరప తదితర మండలాల్లో పలుచోట్ల పొలాల్లో ఉండిపోయిన వరి పనలు తడిసి ముద్దయ్యాయి. ద్రోణి ప్రభావంతో మరో రెండు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతా యన్న వాతావరణ శాఖ సమాచారంతో రైతుల్లో ఆందోళన పెరిగింది.

● నేలకొరిగిన వరి.. తడిసిన ధాన్యం రాశులు

కాకినాడ జిల్లాలో 20 మండలాల్లో 1.63 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రబీలో వరి వేయగా ఇప్పటి వరకు సుమారు 80 వేల ఎకరాల్లో కోతలు పూర్త య్యాయి. వారం, పది రోజులు లోపే చేతికి అందివస్తుందన్న పంట సోమవారం కురిసిన భారీ వర్షానికి సుమారు 8వేల ఎకరాల్లో వరి నేలకొరిగింది. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు నష్టపోయామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 5 వేల ఎకరాల్లో వరి పనలపై ఉంది. ధాన్యం గిట్టుబాటు ధర రావడం లేదనే కారణంగా రైతులు 1500 ఎకరాల్లో పంటను కుప్పలుగా వేశారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో దాదాపు 5వేల ఎకరాల్లో సుమారుగా 2.20 లక్షల క్వింటాళ్ల ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోయింది. అకాల వర్షంతో అన్ని చోట్లా ధాన్యం కుప్పలోకి నీరు చేరింది. తడిచిన ధాన్యం రాశులను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వచ్చింది. ఇప్పుడు భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ధాన్యం తడిసి ముద్దవ్వగా కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేనందున రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు. జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల వలన పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులకు సూచనలు, సహాయ సహకారాలు అందించాలని ఇన్ చార్జి కలెక్టర్ ఎస్.ఇలాక్కియా జారీ చేసిన ఆదేశాల మేరకు వ్యవసాయ, రెవెన్యు అధికా రులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఆర్బికె సిబ్బంది సోమవారం అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటించి పంటలు రక్షణ చర్యలపై రైతులకు సూచనలు ఇచ్చారు. కాకినాడ రూరల్, పెదపూడి, పిఠాపురం, ప్రత్తిపాడు, తొండంగి, తుని, ఏలేశ్వరం, తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు. సామర్లకోట మండలంలో ఇన్చార్జ్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా పర్యటించి తడిసిన ధాన్యం రాశులను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.

● బొండాల రైతులు గగ్గోలు

రబీలో అధిక దిగుబడి వస్తుందనే ఆశతో 60 శాతం మంది రైతులు బొండాలు ధాన్యం పండించారు. ప్రభుత్వం ఈ రకం ధాన్యం రైతు భరోసా కేంద్రాల్లో సేకరణ ఇంకా ప్రారంభించకపోవడంతో దళారులు అడిగిన ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. ఒక్కో బస్తా వద్ద రూ.200 నుంచి రూ.250 వరకూ నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైనన్ని సంచులు సరఫరా చేయకపోవడం వల్ల, రైస్ మిల్లర్లకు తేమ శాతం 5 శాతం కటింగ్ అవకాశం కల్పించడంతో మిల్లర్లు దీన్ని సాకుగా చూపించడంతో నష్టపోవాల్సి వస్తోంది.

● సామర్లకోటలో అత్యధిక వర్షపాతం

సోమవారం తెల్లవారుజామున నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో సామర్లకోటలో 58.8 మిల్లీలీటర్ల అత్యధిక వర్షపాతం నమోదయింది. అత్యల్పంగా పెదపూడి మండలంలో 8.4 మిల్లీలీటర్లు నమోదయింది.కాకినాడ జిల్లా వ్యాప్తంగా 573 మిల్లీలీటర్లు నమోదు కాగా జిల్లా సరాసరి 27.3 వర్షపాతం వచ్చింది.

నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలి



యంత్రాల ద్వారా కోత కోసిన ధాన్యం వారం నుంచి పది రోజులు పాటు కళ్లాల్లోనే ఉంచాల్సి వస్తుంది. ప్రభుత్వ నిబంధనలను సడలించి కోసిన మూడు, నాలుగు రోజుల వ్యవధిలోనే కొనుగోలు చేయడం ద్వారా ఇలాంటి అకాల వర్షాల నుంచి నష్టం తప్పే అవకాశం ఉంటుంది.

దంతులూరి వెంకట నరసింహరాజు,
రైతు కోలంక, కాజులూరు మండలం



తడిసి ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఇన్ఛార్జి కలెక్టర్ ఇలాక్కియా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం ఉపరితల ద్రోణి ప్రభావంతో కాకినాడ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, విపత్తు నియంత్రణ చర్యలు చేపట్టాలని ఇన్ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆదేశించారు. సోమవారం ఇన్ ఛార్జ్ కలెక్టర్ సామర్లకోట మండలంలోని ఉండూరు, వల్లూరు, మామిళ్ళదొడ్డి, వేట్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. వరి పొలాలను సందర్శించి, ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు తెలిపారు. ఈ నెల 4వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా తేలికపాటి నుంచి వర్షాలు కురవనున్నందున అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేసి, అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇది రబీ సీజన్ పంట చేతికొచ్చే సమయం కాబట్టి ఆర్డిఒలు, జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్, ధాన్యం సేకరణ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవ సాయ అధికారులు తదితరులు వర్ష ప్రభావిత వరి పొలాలను సందర్శించాలని స్పష్టం చేశారు. తిరిగి పొడి వాతావరణం నెలకొనే వరకు వరి కోతలను వాయిదా వేసుకునేలా రైతులకు సూచిం చాలన్నారు. కళ్లాల్లో ధాన్యం ఉంటే వాటిని టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. ఒకవేళ రైతులు కోరితే ధాన్యాన్ని తక్షణం మిల్లులకు తరలించేలా చూడాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులు, ఇతర సహాయాన్ని జిల్లా అధికార యంత్రాంగం అందిస్తుందన్నారు. పనల మీద ముఖ్యంగా కంకుల మీద పడేటట్లు 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటిలో కరిగించి ఆ ద్రావకాన్ని పనలు, కంకులపై చల్లడం వల్ల గింజలు మొలకెత్తకుండా ఉంటాయని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు. ఎఒ ఇమ్మిడిశెట్టి సత్య మాట్లాడుతూ మండలంలో రబీ కి సంబందించి 22,142 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 9800 ఎకరాల్లో వరి కోతలు పూర్తిఅయ్యాయని, 2000 ఎకరాలకు సంబంధించిన ధాన్యం రాశులు కళ్లాలపై ఉన్నాయన్నారు. ఆమె వెంట మండల తహశీల్దార్ ఎన్ లక్ష్మీనరస కుమారి, ఆర్ఐ ఎం రాజేష్, ఎఇవోలు సతీష్, శాంతి, విఆర్వోలు, విఎఎలు, విఆర్ఎలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.

కంట్రోల్ రూం ఏర్పాటు:

వర్షాల ప్రభావంతో చెట్లు, స్తంభాలు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, రహదా రులు, భవనాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా ఎలాంటి ప్రమాదం జరక్కుండా చూడాలని ఇన్ఛార్జ్ కలెక్టర్ ఇలాక్కియా సూచించారు. 18004253077 నంబరుతో జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల అధికారులు అందరూ తమ తమ ప్రధాన కార్యస్థానాల్లో సహాయ చర్యల నిమిత్తం విధిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని కమ్యూనికేషన్ వ్యవస్థలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసే స్థితిలో ఉంచాలని ఆదేశించారు. **తాళ్లరేవు** మండలంలో తాళ్ళరేవు, పోలేకుర్రు, పి. మల్లవరం గ్రాంటు తదితర చోట్ల పంట పొలాలు దెబ్బతిన్నాయి. అకాల వర్షానికి నీట మునిగిన పంట పొలాలకు, తడిసిన ధాన్యానికి ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

రైతులకు సహాయం అందించండి

కోతలు వాయిదా వేసుకోండి
- కాకినాడ జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



పంట నష్టం పై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు కృషి

కాజులూరు మండలంలో మంత్రి వేణుగోపాలకృష్ణ సోమవారం రెవెన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి ముంపు ప్రాంతంలో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా ఇన్పుట్ సబ్సిడీ అందించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట తహశీల్దార్ సత్యనారాయణ ఎఒ అశోక్ మండల బిసి సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు, అధికారులు రైతులు కౌలు రైతులు ఉన్నారు.

రోడ్లు జలమయం :

కాకినాడ కార్పొరేషన్ : సోమవరం తెల్లవారు నుంచి కురిసిన వర్షానికి రహదారులు చెరువులను ఎడతెరిపు లేకుండా కురిసిన వర్షానికి భానుగుడి సెంటర్, మెయిన్ రోడ్డు, సినీమా రోడ్డు,జగనాధాపురం, రామారావు పేట, గాంధీనగర్, ఆర్టీసీ కాంప్లెక్స్ ,కాకినాడ కలెక్టరేట్ ఏరియా కురిసిన వర్షానికి మునిగిపోయాయి.

సాఫ్ట్బాల్ సెలక్షన్స్ వాయిదా

ప్రజాశక్తి - కాజులూరు


మండలంలోని గొల్లపాలెంలో నిర్వహించాల్సిన జూనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్ లు భారీ వర్షాలక కారణం గా ప్రస్తుతం వాయిదా వేస్తున్నామని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హరికష్ణ, రాంప్రసాద్ తెలిపారు. సోమవారం గొల్లపాలెం జడ్పి పాఠశాలలో సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు హరికష్ణ మాట్లాడుతూ సోమవారం భారీ వర్షం కురవడంతో సాఫ్ట్బాల్ పోటీల ఎంపికలు ఇబ్బందికరంగా ఉండడంతో వాయిదా వేస్తున్నామని తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

సప్లయర్స్ అండ్ డెకరేటర్స్ సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -కరప

కరప మండల సప్లయర్స్ అండ్ డెకరేటర్స్ అసోసియేషన్ కార్యర్గం ఎన్నిక సోమవారం కాకినాడ యూనియన్ అధ్యక్షులు గిరి శ్రీను దాక్షారామం యూనియన్ కార్యదర్శి వాసంశెట్టి చిన్నాబాబు అధ్యక్షతన జరిగింది. సంఘం అధ్యక్షునిగా పడాల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా కట్టా వెంకట రామారావు, కార్యదర్శిగా కర్రీ శ్రీనివాసరావు. కోశాధికారిగా కూనపరెడ్డి వీర్రాజు, ఉప కార్యదర్శిగా మద్దూరి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు రెడ్డి శ్రీనివాసరావు, మేడిశెట్టి రాంబాబు, ఎండపల్లి రాంబాబు, కొల్లు శంకర్, తుట్టా ప్రసాద్, చింతా వెంకటరమణ, మాధవరపు నారాయణస్వామి, గురు ప్రసాద్, గంగరాజు, స్పెషల్ ఇంకా సత్యనారాయణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మేడే స్ఫూర్తితో పోరాటాలు



హోరువానలో కాకినాడలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

- కార్మిక వర్గానికి సిఐటియు పిలుపు
- రెపరెపలాడిన అరుణ పతాకాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సోమవారం జిల్లాలో సిపిఎం, సిఐటియు నాయకులు హోరుగాలి, జోరువానలో అరుణ పతాకాలను ఆవిష్కరించి, ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులు, ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు సాగించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి పిలుపునిచ్చారు. కాకినాడ కచేరిపేట సిఐటియు కార్యాలయం వద్ద బేబిరాణి ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం జడ్పి సెంటర్ మీదుగా, మసీదు సెంటర్, దేవాలయవీధి, జిజిహెచ్ మీదుగా బైకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఎపి ఎంఎస్ఆర్యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నవరం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతి రేక విధానాలపై రాబోయే రోజుల్లో దేశవ్యాప్త ఉద్యమాలకు కార్మికుల సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్కుమార్, నాయకులు మలకా రమణ, పి.వీరబాబు, ఎం.వెంకటరమణ, జ్యోతి, చామంతి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్ల ఈశ్వరి, ఎపి ఎంఎస్ఆర్యు నగర కార్యదర్శి ఎఆర్సి.వర్మ, అప్పలస్వామి, క్వారీ లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు సూరిబాబు, జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏచూరి శ్రీను, ఎల్ఐసి నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు. సుందరయ్య భవన్లో కె.వీరబాబు అధ్యక్షతన సిపిం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డి.శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, జి.బేబీరాణి, పి.వీరబాబు, కె.సత్తిరాజు, టి.రాజా, సూరిబాబు, ఎ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పోర్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద సిపిఎం నాయకులు కె.వీర బాబు మేడే జెండాను ఆవిష్కరించారు. చింతపల్లి విజయ, పి.రామకృష్ణ, సిహెచ్.అజయ్ కుమార్, ఎవి. కృష్ణాజీరావు, శ్రీరమణి తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మున్సిపల్ సెంటర్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వర్రె గిరిబాబు, పట్టణంలోని పలు సెంటర్లలో మరిడమ్మ తల్లి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తైనాల శ్రీను, నీలపాల సూరిబాబు, పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరణం అప్పారావు, శ్రీనివాస్, పెద్దిరెడ్డి విష్ణు, మహాపాతిన రాంబాబు, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ, ఎస్.శ్రీనివాస్లు జెండాలు ఆవిష్క రించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. దాడి బేబీ, నరసింహమూర్తి, కేదారి నాగు,మాగాపు నాగు, దేవా, పాపేశ్వరరావు, గంగాధర్, రవి, రాజు, అర్జున్ పాల్గొన్నారు. **సామర్లకోట**లో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మెహర్ కాంప్లెక్స్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్ ప్రారంభించారు. బళ్ల మార్కెట్ సెంటర్ వద్ద బహిరంగ సభల బాలం శ్రీనివాసర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ మాట్లాడారు. అనంతరం స్థానిక పిఠాపురం రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు . జి.రాగంపేట రోడ్ లోని బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్, అంగన్వాడీ, బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణలు జరిగాయి. విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. సిపిఎం నాయకులు కరణం ప్రసాదరావు, బేవరేజెస్ హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాళం సత్యనారాయణ, వి.అప్పలరాజు, అంగన్వాడీ నాయకులు ఎ.అమలా వతి పాల్గొన్నారు. **పిఠాపురంలో** నాయకులు కె.విశ్వనాథం, కె.రాజు, కె.చిన్నా ఆధ్వర్యంలో పతాకావిష్కరణలు జరిగాయి. కె.నాగేశ్వరరావు, డాక్టర్ సూర్య నారాయణ, జి.వీరబాబు, డి.సత్యనారాయణ, అర్జునరావు, జిఎస్.భాస్కర్, ఎస్.శ్రీను,సూర్యనారాయణ, భవాని, రామలక్ష్మి, డి.గోపాలకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మల్లాంలో సిపిఎం నాయకులు కె సింహాచలం జండా ఆవిష్కరించారు. **రౌతుల పూడి** మండలం బలరామపురంలో భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మిక సంఘం నాయకులు కోటిపల్లి నాగేశ్వరరావు. యాగదాసు సత్యనారాయణ. ఆకుల సత్యనారాయణ. వత్తర ప్రసాదు. పైల నాగన్న దొర. నాగు. భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. **తాళ్లరేవు** ఎంపిడిఒ కార్యాలయం నుంచి సంతపేట సెంటర్ వరకు ర్యాలీలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆశ వర్కర్ల యూనియన్, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్, తదితర సంఘాలకు చెందిన టి. ఈశ్వరరావు, అదష్టదీపుడు, విప్పర్తి శ్రీనివాస్, మురాల రాజేష్, పి.కృష్ణ, నాగలక్ష్మి, అనంతలక్ష్మి, శ్రీదేవి, ఈశ్వరి బాయి, జి. సుబ్బలక్ష్మి, వళ్ల చంద్రావతి, మోర్త అనసూయ, నేరేడుమిల్లి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. **గొల్లప్రోలు** సూర్యుడు చెరువు పాత ఆర్టిసి బస్టాండ్ సిఐటియు స్తూపం వద్ద అంగన్వాడీ, ఆశ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మే డేను నిర్వహించారు. అమల ఏసమ్మ పతా కాన్ని ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు కె.చిన్న, మండల నాయకులు నందీశ్వరరావు హాజరై మాట్లాడారు. నాయకులు అమల వెంకటలక్ష్మి, రాఘవ, నీలాపు ఏసమ్మ, బి.సత్యవతి, సిహెచ్వి.రమణ, సిహెచ్.రామారావు, ఎన్.సింహాచలం, సుజాత, మణి పాల్గొన్నారు. చేబ్రోలులో నందీశ్వరరావు కె.సత్యవతి, ఒ.సూర్యకాంతం, పి.నాగ పార్వతి, సిహెచ్.మంగ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. **జగ్గంపేటలో** సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఐటియు అధ్యక్షుడు ఏసు బాబు, జిహెచ్బి వర్మ పతకాన్ని ఆవిష్కరించారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, సాయిరాం పాల్గొన్నారు. **గండేపల్లి** పంచాయతీ కార్యాలయం వద్ద బాలాజీ ప్రసాద్, అల్లు ప్రకాష్, ఆశా వర్కర్ల అధ్యక్షులు లలిత ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో అంగన్వాడి వర్కర్ అధ్యక్షురాలు రాజేశ్వరి పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** మండలంలో కొత్తపల్లి,వాకాతిప్ప, ఎండపల్లి, కొండవరం, మూలపేట గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కెవివి సత్యనారాయణ ఎర్ర జెండాను ఆవిష్కరించారు జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి.అప్పారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి సిహెచ్ సాంబశివకుమార్, జి.శ్రీను, సిహెచ్.పద్మాకర్రావు, లవకుమారి పాల్గొన్నారు. **ఏలేశ్వరంలో** సిపిఎం అనుబంధ కార్మిక సంఘాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, ఆశ కార్యకర్తల నాయకురాలు గంగాభవాని, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో మేడేవేడుకలు జరిగాయి. **కాజులూరు** మండలం సేదువాడ వంతెన నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కడలి రాంపండు, పి.సూర్యనారాయణ, షాజహాన్ రెడ్డి, శేషగిరిరావు అంగన్వాడీలు, ఆశాలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **కరపలో** భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా నాయకురాలు సిహెచ్ రమణి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికులు భవనం వద్ద నక్కా సత్తిబాబు జెండా ఆవిష్కరించారు. గురజానపల్లి, గొర్రిపూడి, వాకాడలో మండల సిఐటియు నాయకుడు కె.సురేష్ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఆర్ వెంకటలక్ష్మి, వీరవేణి, నారాయణమ్మ, సంఘం ఉపాధ్యక్షుడు పడాల ఉమాశంకరావు, కార్యదర్శి కె.సత్తిబాబు, భవాని, పి.వరలక్ష్మి, జ్యోతి, కె.సత్య పాల్గొన్నారు.



కాకినాడ సుందరయ్య భవన్ వద్ద పతాక వందనం చేస్తున్న నాయకులు



పిఠాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు



గొల్లప్రోలులో మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు



సామర్లకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు



తాళ్లరేవులో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు



సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా నాయకులు

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ, తాళ్లరేవు

సుందరయ్య భవన్లో కె.వీరబాబు అధ్యక్షతన సిపిం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డి.శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, జి.బేబీరాణి, అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి డి.శేషబాబ్జి, జి.బేబీరాణి నివాళులు అర్పించారు. రాజశేఖర్, డి.శేషబాబ్జి మాట్లాడారు. కార్మికులు, అట్టడుగు వర్గాల ప్రజల ఉన్నతి కోసం సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.పి.వీరబాబు, కె.సత్తిరాజు, టి.రాజా, సూరిబాబు, ఎ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. తాళ్లరేవు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద పార్టీ నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వళ్ళు రాజబాబు రాజబాబు అదృష్టదీపుడు, తణుకు రాజు, త్రిమూర్తులు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎం.రాజేష్, విప్పర్తి శ్రీనివాసరావు, పి.కృష్ణ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

నేరాల్లో 6వ స్థానంలో రాష్ట్రం

ప్రజాశక్తి - పెద్దాపురం

జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్రం నేరాలు ఘోరాల్లో 12వ స్థానం నుండి 6వ స్థానానికి దిగజారిందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన జగనాసుర కార్యక్రమంలో జగన్ పది తలల చిత్రంలో ఒక్కొక్క తలను చించుతూ ఆయన ప్రసంగించారు. 23 మంది ఎంపీలు ఉన్నా పోలవరం ప్రాజెక్ట నిర్మాణానికి కేంద్రం నుండి విధులు తేలేకపోయారన్నారు. 7 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచారన్నారు. ప్రత్యేక హెూదా సాధన కోసం పనిచేయటం లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే టిడిపి నాయకులపై కేసులు పెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విస్మరించిన అంశాల ప్రతుల ను ఒక్కటొక్కటిగా దహనం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు,టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు(కోటి)పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, కార్యదర్శి తూతిక రాజు,ఎలిశెట్టి నాని,నూనె రామారావు,మొయిళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** జగనాసుర అవినీతి, నేరచరిత్ర పాలనపై కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, చిక్కాల రామచంద్రరావు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగన్ పది తలలు దిష్టి బొమ్మతో నిరసన చేపట్టి జగన్ రెడ్డి నేర చరిత్ర పాలన అంతమొందించాలని నినాదాలు చేశారు. మల్లిపూడి వీరు, చప్పిడి వెంకటేశ్వర్లరావు, గుజ్జు బాబు, గంగాధర్, తుమ్మల రమేష్, బలగం పరసరామ్, పసుపులేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లను వెంటనే తెరవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

అన్న క్యాంటీన్లు తెరిచి సామాన్యులకు బోధన సదుపాయం అందుబాటులో తీసుకురావాలని జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈవారం కిర్లంపూడి మండలం సర్పంచ్ గుడాల శ్రీలత, జగ్గంపేట తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల రాంబాబు కలిసి ఆర్థిక సహకారంతో జగ్గంపేటలోని వారపు సొంత రోజున క్యాంటీన్ నిర్వహించారు. ప్రతివారం క్యాంటీన్ నిర్వహణ జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తెరవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యాన్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

వ్యాన్ ఢీకొనడంతో ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన సమయంలో జగ్గంపేట మండలం రామవరం జాతీయ రహదారిపై బొప్పాడి సిరామిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఎర్రవరం నుంచి జగ్గంపేట వైపు వస్తున్న ఆటోను విశాఖపట్నం నుంచి వస్తున్న ఐషర్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఆటోని బలంగా ఢీకొట్టడంతో ఆటో పల్టీలు పడి ఆటో డ్రైవర్ గూనపల్లి లక్ష్మీ నారాయణ (27) మృతి చెందాడని జగ్గంపేట ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట నెహ్రూ కాలనీకి చెందిన మృతుడు లక్ష్మీ నారాయణ సొంత ఆటోలో ప్రతిరోజు సాయంత్రం కట్టమూరు, కాట్రావుల పల్లి గ్రామాలలోని పాల కేంద్రాల వద్ద నుంచి పాలు సేకరించి ఎర్రవరం లోని హెరిటేజ్ డైరీకి పాలును క్యాన్లు ద్వారా తరలిస్తూంటాడని తెలిపారు. శనివారం రాత్రి పాలను ఎర్రవరంలో అన్లోడ్ చేసి తిరిగి వస్తుండగా రామవరం బొప్పాడి సిరామిక్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి విశాఖపట్నం వైపు నుంచి వస్తున్న డిసిఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆటో ఢీ కొట్టాడని, సంఘటనా స్థలానికి వెళ్లి కొన ఊపిరితో ఉన్న లక్ష్మీనారాయణను జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య గూనపల్లి అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం అనంతరం బంధువులకు అందజేశారు. మృతునికి వివాహమై 9 సంవత్సరాలు అయిందని, ఐదు సంవత్సరాల పాప ఉన్నట్లు తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం బొర్రంపాలెం చెరువులో గుర్తుతెలిన వ్యక్తి మతదేహం లభ్యమయిందని స్థానిక ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో బొర్రంపాలెం గ్రామంలోని జాతీయ రహదారిపై పక్కన ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ సమీపంలోని "నండోడు "చెరువులోని గుంతలో సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతను ఒంటిపై ఏ విధమైన దుస్తులు లేవన్నారు. అతను గత కొన్ని రోజులుగా ఒంటిపై దుస్తులు లేకుండా మతిస్థిమితం లేకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరుగుతున్నట్లుగా గ్రామస్తులు తెలిపారన్నారు. బొరంపాలెం విఆర్ఓ లాజరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. మతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు. మృతుని వివరములు ఎవరికైనా తెలిస్తే గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో తెలియపరచవలసిందిగా ఆయన కోరారు.

మహిళను బెదిరించి నగలు చోరీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

స్థానిక ఇంద్రపాలెంలో టీవీ చూస్తున్న మహిళను ఇద్దరు దొంగలు బెదిరించి దోచుకుపోయినట్టు ఇంద్రపాలెం ఎస్ఐ ఎం.నాగరాజు తెలిపారు. ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద వెదురుపల్లి శ్రీనువాసరావు గత కొంత కాలంగా ఒక ఇంట్లో కింది పోర్షన్‌లో కిరాణా దుకాణం నిర్వహిస్తూ, పైన నివాసం ఏర్పరచుకుని ఉంటున్నారు. సోమవారం ఉదయం ఆయన భార్య ఒంటరిగా టి.వి చూస్తున్న క్రమంలో ఇద్దరు దుండగులు బయట ఆరబెట్టిన దుస్తులను గుర్తు తెలియకుండా ముఖంపై కప్పుకుని చంపుతామని బెదిరించి లాకర్ తాళాలు తెరిచి సుమారు 15కాసుల బంగారం, వెండి నగలను దోచుకుపోయారు. ఈ మేరకు డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.కాగా క్రైమ్ డిఎస్‌పి రాంబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

21 కేజీల గంజాయి స్వాధీనం ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని లొల్ల శివారు ప్రాంతంలో 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రూరల్ సిఐ శివగణేష్ తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలానికి చెందిన కాలపు విజయ్ కుమార్ 21 కేజీల గంజాయిని మండపేట పట్టణ, మండలంలోని ద్వారపూడికి చెందిన గంటా దుర్గా ప్రసాద్, మేకా శివ శ్యామ్ ప్రసాద్, జెర్రి రామచంద్ర శ్యామ్, చింతలపూడి చక్రధర్, కాకి పవన్ దుర్గా రాజులకు లొల్ల గ్రామ శివారు సీతంకోట శ్మశానం వద్ద అమ్ముతున్నాడు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు డిప్యూటీ తహసీల్దార్ విజయరేఖ సమక్షంలో రాయవరం ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు.

వివాహిత ఆత్మహత్య కేసులో 10 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-అమలాపురం

2018లో అమలాపురం పట్టణ పరిధిలో విద్యుత్ నగర్‌లో గహహింసకు పాల్పడి వివాహిత ఆత్మహత్యకు కారణమైన కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ రాజమండ్రి సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. విద్యుత్ నగర్‌కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు కుమార్తె అరుణాదేవిని ఫ్రెంచి యానాంకు చెందిన కామిశెట్టి వెంకట పెరుమాళ్లుకు 2018లో వివాహం చేశారు. అనంతరం పెరుమాళ్లు తల్లిదండ్రులు ఆడపడుచు కలిసి అదనపు కట్నం కోసం అరుణాదేవిని వేధించారు. దీంతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురై తల్లి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అమలాపురం టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నేరం రుజువైనందున కామిశెట్టి వెంకట పెరుమాళ్లు, తండ్రి కామిశెట్టి తిరుకోటేశ్వరరావు, తల్లి కామిశెట్టి చినఅమ్మాజీ, ఆడపడుచు నామాని త్రినాధేశ్వరికి 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గోపాలపురం

వాలంటీర్ల సేవలు అభినందనీయని సర్పంచ్ ముళ్ళపూడి వరలక్ష్మి, ఎంపిటిసి బచ్చు రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని చెరుకుమిల్లిలో వారు మాట్లాడుతూ ఎడతెరపి లేని వర్షం పడుతున్నప్పటికీ ఒకటో తేదీన ఇవాల్సిన పింఛన్లు వర్షంలో వెళ్లి అబ్ధిదారులకు అందించడం పట్ల వాలంటీర్లను అభినందించారు.

యానాం వార్తలు



మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు

మే డే జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక గాయత్రి రైస్ మిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు దాసరి రాజు చేతుల మేడే జెండాను ఆవిష్కరించారు. యానాం స్టీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి యానాం పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సలాది నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జెండాను పెయ్యల వెంకటేశ్వరరావు ఎగరవేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడారు.కార్మికులంతా మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాసరి పూర్ణిమ రాజు,సబ్బతి రాంబాబు,కమిడి శ్రీను,ముగుండ శ్రీను,మాధవ స్వామి, అప్పారావు,వివిధ సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



కాలనీ వాసితో మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

చెరువులను తలపిస్తున్న యానాం రోడ్లు

సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి యానాంలో ప్రధాన రహదారులు, పలు కాలనీలు నీట మునిగి చెరువులను తలపించాయి. పిల్లారాయ వీధి, జిక్రియా నగర్,దోబీ స్ట్రీట్, కొత్తపేట,ఫెర్రీ రోడ్,సుబ్రహ్మణ్య భారతి వీధి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు బాటసారులు ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు ఆర్ఎఒ మునుస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ సంబంధిత అధికారులతో కలిసి నీట మునిగిన గ్రామాల్లో పర్యటించి ప్రజలకు సలహాలు సూచనలు చేశారు.

రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజల ఇబ్బందులు

కనకాలపేట గ్రామం జమ్ము బాడవ, గాయత్రీ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు లేక వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళా సంఘం అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం మహిళలు తమ సమస్యలను సుబ్బలక్ష్మి దష్టికి తీసుకెళ్లడంతో వర్షంలో వెళ్లి అక్కడ పరిస్థితిని స్వయంగా ఆవిడ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ లేఅవుట్ వ్యాపారస్తులు, అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న మాగాపు సుబ్బలక్ష్మి



ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు తీసుకుని వస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



కళ్యాణవేదికపై స్వామి అమ్మవార్లకు కళ్యాణ జరిపిస్తున్న రుత్విక్కులు



సత్యదేవ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యనారాయణ

కన్నుల పండువగా సత్యదేవుని కల్యాణం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం రత్నగిరిపై వేంచేసియున్న శ్రీ వీర వేంకట సత్యన్నారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి 9:30 గంటల నుండి అంగరంగ వైభవంగా జరిగింది. స్మార్త ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించిన ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి యాత్రికులు తరలిరావడంతో రత్నగిరి జనసందోహమైంది. ఉదయం 8 గంటలకు అంకురార్పణ చేసి ధ్వజారోహణ గావించారు. రాత్రి 7 గంటలకు వధూవరులైన శ్రీసత్యదేవుని వెండి గరుడవాహనం పైన, అనంతలక్ష్మీ అమ్మ వారిని వెండి గజవాహనం పైన, పెండ్లిపెద్దలైన క్షేత్రపాలకులు సీతారాములను వెండిపల్లకి లోను గ్రామంలో ఊరేగించి కళ్యాణవేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. కళ్యాణానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌లు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించగా, దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులతో పాటు జిల్లా అధికారులు, పాలకమండలి సభ్యులు కళ్యాణ సామగ్రిని వేదికవద్దకు తీసుకువచ్చారు. రాత్రి గం. 9.30లకు సుగంధభరిత పుష్పాలతో, విద్యుద్దీప కాంతులతో మనోహరంగా అలంకరించిన ప్రత్యేక కళ్యాణవేదికపై స్వామి అమ్మ వార్ల కళ్యాణమహోత్సవానికి శ్రీకారం చుట్టారు.

విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం గావించి పాణిగ్రహసంకల్పం, కన్యావరణ కార్యక్రమాలను నిర్వహించి, సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో రత్నగిరి ప్రతిధ్వనిస్తుండగా అర్చకులు స్వామి,అమ్మవార్ల శిరస్సులపై ఒకరికొకరు జీలకర్ర, బెల్లం ఉంచినట్లుగా చేసి సుముహూర్తంలో మంగళ సూత్రధారణ, ముత్యాల తలంబ్రాలు, బ్రహ్మముడి, రక్షాబంధన కార్యక్రమాలను కళ్యాణ్ తంతు ప్రక్రియ పూర్తి చేశారు అనంతరం నూతన వధూవరుల పాణిగ్రహణంతో కళ్యాణతంతు వైభవంగా ముగిసింది. తదుపరి స్వామివారి ప్రసాదం, కళ్యాణ తలంబ్రాలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఆలయ సిబ్బంది భక్తులకు వితరణ చేశారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు తగిన చర్యలు తీసుకోగా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.

సత్యదేవుని చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

అన్నవరం సత్యనారాయణ స్వామి చరిత్రకు సంబంధించి బొమ్మలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు. సత్యదేవుని కళ్యాణోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన మంత్రికి దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం మంత్రి కొట్టు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు. ఇఒ మంత్రికి స్వామివారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్, ఎసి రమేష్ బాబు, పాలక మండల సభ్యులు, పిఆర్ఒ కృష్ణారావు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన పెంకుటిల్లు

విరిగిపడిన 11కెవి విద్యుత్ స్తంభం:తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సోమవారం ఉదయం 7 గంటలకు 52.88 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. భారీ వర్షాలు ఈదురుగాలుల కారణంగా సామర్లకోట పట్టణంలోని 31 వ వార్డులో 11 కెవి విద్యుత్ స్తంభం విరిగిపడిపోయింది. ప్రమాదాన్ని గమనించిన అవార్డుకు చెందిన వాలంటీర్ అమల విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలను నిలిపివేశారు. మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో వర్షాల కారణంగా ఆదివారం రాత్రి ఒక పెంకుటిల్లు ఒకవైపు భాగమంతా కూలిపోయింది. ఆ ఇంటిలోకాపురం ఉంటున్న ఉగ్గిన వెంకటేశ్వరరావు, సిహెచ్ శ్రీను, సిహెచ్ వెంకన్నల కుటుంబాలు కట్టుబట్టలతో నిరాశ్రయు లయ్యారు. నిత్యవసర వస్తువులు, దుస్తులు సైతం కూలిన శిథిలాల కింద ఉండి పోవడంతో వారి కుటుంబాలతో రోడ్లు పడ్డారు. అయితే తాము ఇబ్బంది పడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ కనీసం తొంగి చూడలేదని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గంటలు తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానిక ఎఇ రమేష్ కుమార్ పర్యవేక్షణలో విద్యుత్తు లైనులను ట్రాన్స్కో సిబ్బంది పునరుద్ధ రిస్తున్నారు.



హుస్సేన్ పురంలో కూలిన పెంకుటిల్లు



20 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2002-03 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత సోమవారం తాము చదివిన హైస్కూల్లో కలుసుకుని చిన్ననాటి ముచ్చట్లను నెమరు వేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులను సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సీతారాం,భారతి, రామారావు, రాజేశ్వరి, పూర్వ విద్యార్థులు పెనుమర్తి గంగాభవాని, నిమ్మలపూడి ఉషా మంగా, పుట్టా వెంకటలక్ష్మి, తిరుమల శెట్టి చంద్రకళ,సుహాసిని, శివకృష్ణ, నరేష్, సిద్దు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి

- 15 రోజుల్లో కార్యాచరణ సిద్ధం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఎంతో కష్టించి పనిచేసే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు కూడా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనం ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. ఇందులో భాగంగా చెత్త సేకరణ, రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేసే కార్మికులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఆరోగ్యసమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు అనే అంశంపై 15 రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి ఈ అంశంపై కార్పొరేషన్ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిషనర్ సమావేశమయ్యారు. హానికర, ప్రమాదకర వ్యర్థాలు సేకరించే క్రమంలో ఎంతోమంది కార్మికులు కేన్సర్, చర్మ వ్యాధులతో పాటు అనేక ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు. వాటిని అదుపు చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు కమిటీ వేసేందుకు నిర్ణయించానన్నారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, డిఇ మాధవి, ప్రొఫెసర్ డాక్టర్ బి.దేవి మాధురి, సాక్ష్యం సంస్థ ప్రతినిధి డాక్టర్ వెంకటరాజుతో కమిటీని వేస్తున్నామన్నారు. 15 రోజుల్లో కమిటీ నివేదిక వచ్చాక అవసరమైన అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తామన్నారు. అదనపు కమిషనర్ నాగనరసింహారావు మాట్లాడుతూ కాకినాడ నగరంలోని వివిధ ప్రాంతాల్లో రెగ్యులర్ ఔట్ సోర్సింగ్‌లో 1200మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరందరికీ ప్రస్తుతం మెడికల్ క్యాంపులు నిర్వహణతోపాటు తీసుకుంటున్న ఇతర చర్యలను వివరించారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, డిఈ మాధవి, ప్రొఫెసర్ డాక్టర్ బి. దేవిమాధురి, సాక్ష్యం సంస్థ ప్రతినిధి డాక్టర్ వెంకట రాజు, కార్మికుల తరుపున కిర్ల కృష్ణారావు, తోకల ప్రసాద్, బొబ్బిలి శ్రీనివాస్, సూపర్‌వైజర్ రాంబాబు పాల్గొన్నారు.

మేజర్ డ్రైన్ అవుట్ లెట్ పరిశీలన

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సోమవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత ఏడో సర్కిల్లో పర్యటించిన ఆయన అక్కడి మస్టర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్మికుల హాజరును పరిశీలించారు.. 24వ డివిజన్ రిక్షాలపేట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట డాక్టర్ పథ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధుల కోసం వినతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘ నిధులు మంజూరు కోరుతూ ఎపి సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలతకు వినతిపత్రం అందజేసినట్లు నరేంద్రబాబు తెలిపారు. గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టటానికి సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేయాలని, సర్పంచులు నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపినట్లు చెప్పారు. కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సర్పంచులు

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు – కేశవపురం గ్రామానికి చెందిన కదలి సత్యనారాయణ, S/o. కదలి భైరవమూర్తి, తాళ్ళరేవు నుండి కాకినాడ వెళ్తుండగా తన యొక్క Bag పోగొట్టుకొన్నాను. దానిలో తన యొక్క P.G - M.A (Political Science), T.C (Original) సర్టిఫికెట్స్ ఉన్నాయి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపర్చవలెను.

అడ్రస్: కదలి సత్యనారాయణ
S/o. భైరవమూర్తి, తాళ్ళరేవు - కేశవపురం
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9676324099

ధాన్యం నూక శాతం పరిశీలన

ప్రజాశక్తి -గోకవరం

తహశీల్దార్ ఎ.శ్రీనివాస్, ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి ధాన్యంలో నూక శాతం పరీక్ష చేసే మినీ మిల్లును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మినీ మిల్లుపై ఒక టెక్నికల్ పర్సన్‌కు ట్రైనింగ్ ఇచ్చినట్టు తెలిపారు. మినీ మిల్లు ద్వారా ధాన్యంలో నూక శాతం ఎంత ఉందో తెలుసుకోవచ్చన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బందికి టెక్నికల్ పర్సన్ ద్వారా ధాన్యంలో నూక శాతం ఎంత అన్నది మినీ మిల్లు ద్వారా పరీక్షించి చూపించినట్టు చెప్పారు. ఇఒ రాజేశ్వరి, విఎఎ విహెచ్ఎలు పాల్గొన్నారు

గుడ్డిగూడెంలో సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-గోపాలపురం

శాంతి భద్రతల పరిరక్షణ, నిఘా కోసం సిసి కెమెరాలు ఎంతో అవసరమని ఎస్ఐ కె.రామకృష్ణ అన్నారు. మండలంలోని గుడ్డిగూడెం సెంటర్‌లో గ్రామస్తుల సహకారంతో సిసి కెమేరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అనేక కేసుల్లో ఆధారాలను కనుగొనేందుకు సిసి కెమేరాల ప్రాముఖ్యత ఎంతో కీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవ ప్రత్యేక అనుబంధం

కాకినాడ జిల్లా

1 మే 2023

Advt.feature



సత్తెన్న కల్యాణం చూతము రారండి!

రత్నగిరిపై 30 ఏప్రిల్ 2023 నుంచి 6 మే 2023 వరకూ

అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామివారి కల్యాణోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే రత్నగిరిపై కల్యాణోత్సవాల శోభ సంతరించుకుంది. కల్యాణ వేడుకలను కనులవిందుగా నిర్వహించేందుకు ఆలయ ఇఒ, చైర్మన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ చేశారు. సుగంధభరితమైన పుష్పాలు, విద్యుద్దీపాలంకరణ, బంగారు వర్ణ శోభితమైన కల్యాణ వేదిక నడుమ కల్యాణోత్సవాలు జరుగనున్నాయి.

ప్రజాశక్తి - అన్నవరం

రత్నాద్రివాసుడై, భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్న సత్యనారాయణ స్వామివారి వార్షిక దివ్య కల్యాణం శోభాకృత్ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి 2లో..

పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

'ప్రజాశక్తి'తో ఇఒ సూర్యచంద్రశేఖర్ ఆజాద్



ప్రజాశక్తి- అన్నవరం

ఈ ఏడాది ఏప్రిల్ 30 నుంచి మే 5వ తేదీ వరకూ రత్నగిరిపై జరిగే సత్యదేవుని కల్యాణోత్సవాలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎస్.సూర్యచంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. కల్యాణోత్సవ ఏర్పాట్లు, ఇతర విషయాలపై ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. 2లో..

కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)


సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరగనుంది. కల్యాణోత్సవాల్లో భాగంగా శోభాకృత్ నామ వైశాఖ శుద్ధ దశమి 30 ఏప్రిల్ 2023 ఆదివారం రోజున సాయంత్రం 4 గంటలకు స్వామివారి అణివేటి మండపంలో సత్యనారాయణ స్వామి అనంతలక్ష్మి అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లికుమార్తెను చేస్తారు. పెండ్లి పెద్దలు క్షేత్ర పాలకులు శ్రీరామచంద్రమూర్తి సీతాదేవి దంపతుల సమక్ష్యాన వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవాలను నిర్వహించనున్నారు. అనంతరం వేదపండితుల చతుర్వేద స్వస్తి ఆశీర్వచనం గావించారు. ముత్తయిదువలు పసుపు దంచు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనికి పలువరు మహిళలు పోటీపడుతుంటారు. ఇందులో పాల్గొనే వారికి తాంబూలాలు సమర్పిస్తారు. అలాగే భక్తులకు ప్రసాదం వితరణ చేస్తారు. అదేరోజు సాయంత్రం కొండపై గల కళామందిరంలో ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పెండ్లిపెద్దలైన సీతారాములను, వధూవరులైన స్వామి, అమ్మవార్లను వేర్వేరు ఆసనాలపై ఆశీనులను గావించి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేస్తారు. తరువాత చైర్మన్, ఇఒలతో పాటు పాలకమండలి సభ్యులు, పండితులు స్వామి, అమ్మవార్ల తరపున రెండు జట్లుగా విడిపోయి పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె గుణ, గుణాలను, వంశ చరిత్రను వర్ణిస్తూ ఒకరిపై ఒకరు చమత్కారాలు, హాస్యోక్తులతో రక్తి కట్టించనున్నారు. రాత్రి 8గంటలకు కొండ దిగువన శ్రీసీతారాములను వెండి ఆంజనేయ వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. 1 మే 2023 వైశాఖ శుద్ధ ఏకాదశి రోజు రాత్రి 9.30 గంటలకు కొండపైన వార్షిక కల్యాణ వేదికపై సామి, అమ్మవార్ల దివ్యకల్యాణోత్సవం నిర్వహిస్తారు. 2 మే 2023 మంగళవారం వైశాఖ శుద్ధ ద్వాదశి రావణ వాహన సేవను నిర్వహిస్తారు. కొండ దిగువన రావణబ్రహ్మ వాహనంపై స్వామి, అమ్మవార్లను ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తారు. 3 మే 2023 బుధవారం వైశాఖ శుద్ధ త్రయోదశి రోజున పొన్నవాహన సేవను నిర్వహిస్తారు. కొండ దిగువన పొన్నవాహనంపై స్వామి, అమ్మవార్లను ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అదేరోజు మధ్యాహ్నం కొండపై అణివేటి మండపంలో క్షేత్రపాలకుల శ్రీసీతారాముల సమక్షంలో స్వామి, అమ్మవార్లకు మహదాశీర్వచనము, పండిత సరస్యము, పండిత సత్కారం నిర్వహిస్తారు. 4 మే 2023 వైశాఖ శుద్ధ చతుర్ధశి గురువారం వన విహారోత్సవం, వెండి రథోత్సవాన్ని నిర్వహిస్తారు. 5 మే 2023 శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున స్వామి, అమ్మవారికి పంపా సరోవరంలో చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని ఇఒ తెలిపారు.

పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

సత్యదేవుని కళ్యాణానికి గత ఏడాది మాదిరిగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 30 నుంచి వారం రోజుల పాటు కల్యాణోత్సవాలు జరుగుతాయి. అయితే ఈసారి కల్యాణోత్సవాల్లో గోటితలంబ్రాలను తీసుకొచ్చాం. ప్రధానంగా ఉపయోగించే 100 కిలోల తలంబ్రాలను పవిత్రంగా సేకరించి చేతి గోటి వేళ్ళతో ధాన్యం నుంచి బియ్యాన్ని సేకరించాం. భద్రాచలంలో మాదిరిగా కళ్యాణోత్సవాలు అందరికీ కనబడేలా ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. అందరికీ కల్యాణం కనిపించేలా రత్నగిరపై నాలుగు ఎల్ఇడి పెద్ద స్క్రీన్‌లను ఏర్పాటు చేశాం. తలంబ్రాల పంపిణీ కోసం తోపులాట లేకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక విద్యుత్ కాంతుల నడుమ కల్యాణం జరుగుతుంది.

జాతీయ రహదారిపై విక్రయాలు జరుగుపుతున్న ప్రసాదం కౌంటర్ వద్ద తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో విశాఖ వైపు నుంచి వచ్చే వారి కోసం జాతీయ రహదారిపై మరో ప్రసాదం కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగింది. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రావాల్సి ఉంది. ప్రసాదం తయారు చేసే సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తాం. విఐపిలు వచ్చినప్పుడు కూడా కామన్ మెన్ లైన్‌ను కొనసాగించేలా చర్యలు చేపట్టాం. అన్న ప్రసాదం రుచిగా, శుచిగా అందించే విధంగా చర్యలు తీసుకు న్నాం. రోజుకి 3 వేల నుంచి 5 వేల మందికి అన్న దానం జరుగుతుంది. వివిధ దుకాణాలలో అధిక ధరలు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ హెచ్చరికలు, ధరల బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించేలా ఆ శాఖతో మాట్లాడామని చెప్పారు. కల్యాణోత్సవాలు జరిగే అన్ని రోజులూ పోలీసు బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. దేవస్థానంలో సత్యదేవుని వ్రతం, నిత్య కల్యాణం, ఇతర పూజలకు భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనాలనే నిబంధనను అమలు చేస్తున్నామన్నారు. దేవస్థానం నిత్యాన్నదాన పథకంలో కచ్చితంగా అరిటాకుల్లోనే అన్న ప్రసాదం అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. సుమారు 125 కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షిస్తామని తెలిపారు.

రత్నగిరి క్షేత్రం పాలకవర్గం ఇదే...





సత్యదేవుని వ్రతం వేయి క్రతువుల ఫలం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని వ్రతానికి విశేష ప్రాచుర్యం ఉందని అంటున్నారు. రత్నగిరి అభివృద్ధికి మూల కారణమైన సత్యదేవుని వ్రతం వివాహ శుభకార్యాల్లో వధువరులు, గృహప్రవేశం చేసేవారు, ఇంకా అనేక శుభ కార్యాల్లో భాగంగా చాలామంది ఈ వ్రతాన్ని ఆదరిస్తారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఈ వ్రతాన్ని ఆచరిస్తూంటారు. సందర్శకులకు వ్రతం ఒక ఆచారంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏ హిందూ దేవాలయంలోని వ్రతపద్ధతి లేనందున సత్యదేవుని వ్రతానికి విశేష ప్రాచుర్యం కలిగింది. ప్రతిరోజూ వేలమంది సత్యదేవుని వ్రతం చేయించుకుంటారు. పర్వదినాల్లో 3వేల నుంచి 4వేలు, సాధారణ రోజుల్లో 15నుంచి 2వేలు వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీకమాసంతో రోజుకు 12వేల నుంచి 15వేల మంది వ్రతాలు చేసుకుంటారని అంచనా.

అదరహో అనిపించేలా కల్యాణోత్సవాలు

'ప్రజాశక్తి'తో దేవస్థానం చైర్మన్ శ్రీరాజా ఐ.వి.రోహిత్



ప్రజాశక్తి - అన్నవరం

ఈ సంవత్సరం నిర్వహించే వార్షిక కల్యాణ ఉత్సవాలకు అదరహో అనేలా ఏర్పాట్లు చేశామని దేవస్థానం చైర్మన్ శ్రీరాజా ఐవి.రోహిత్ తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లపై ఆయన ప్రజాశక్తితో ఫోన్‌లో మాట్లాడారు. తాను చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈవార్షిక కల్యాణం ఎనమిదోదని తెలిపారు. ముందుగానే పాలక మండలి సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. కల్యాణ ఏర్పాట్లు, బాధ్యతలపై తగిన సలహాలు, సూచనలను సమావేశంలో తీసుకున్నామని తెలిపారు. గత వార్షిక కల్యాణ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తిలకించే యాత్రికులకు అనుగుణంగా సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కల్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, పాలకవర్గం సమన్వయంతో తగిన ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుత ఇఒ ఆజాద్, పాలకమండలి సభ్యులను సమన్వయం చేసుకుంటూ ఈ కల్యాణోత్సవాలను మరింత కనుల పండువగా నిర్వహించే కృషి జరుగుతుందన్నారు. భక్తులకు గతం కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



ఈ ఏడాది రత్నగిరిపై శ్రీరామ నవమి వేడుకలను ఇఒ ఆజాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది నుంచే సరికొత్తగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా ఇఒ జరిపించారు. ఇందులో భాగంగా గ్రామంలో శ్రీరాముని, సీతాదేవి విగ్రహాలతో ప్రదర్శన నిర్వహించారు. దీనికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇఒ స్వయంగా గ్రామస్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం విశేషం.

నిరాటంకంగా నిత్యాన్నదానం

దాతల సాయంతో రూ.57 కోట్ల విరాళాలు

అన్నవరం దేవస్థానంలో నిత్యాన్నదానం నిరాటంకంగా కొనసాగుతోంది. 1987లో అన్నదానాన్ని రూ.72 లక్షలతో ప్రారంభించారు. అప్పటి నుంచి నేటి వరకూ 30 ఏళ్లుగా నిరంతరాయంగా అన్నదానం చేస్తున్నామన్నారు. దీని కోసం 1.40 లక్షల మంది దాతలు సహకరించారన్నారు. ప్రస్తుతం రూ.57 కోట్ల వరకూ అన్నదాన నిధి ఉందన్నారు. కనిష్టంగా దాతలు రూ.1,116 అందించారని తెలిపారు. దాతలు అందించిన సొమ్ముపై వచ్చిన వడ్డీతో ఈ అన్నదాన పథకం నిర్వహిస్తున్నారు. నెలకు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులకు ఇక్కడ అన్నదానం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా అన్నవరం దేవస్థానం కొండకు విచ్చేస్తున్న యాత్రికుల కోసం దేవస్థానం అధికారులు ఉచిత పులిహోర, దద్దోజనం పథకాన్ని ఉదయం అల్పాహారంగా అందిస్తున్నారు. ఈ పథకాన్ని గతంలో కార్తీకమాసంలో మాత్రమే అమలుచేసేవారు. దేవస్థానం పాలకమండలి నిర్ణయంతో దీన్ని ప్రతిరోజూ నిర్వహిస్తున్నారు. మూడేళ్ల నుంచి ఈ పథకం అమలౌతుంది. కొండపై గోశాల సమీపంలో యాత్రికులకు ఈ పలహారం అందిస్తున్నారు. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి నిత్యం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 1000 నుంచి 2 వేల మంది భక్తులకు పంపిణీ చేస్తున్నట్లు అన్నదాన విభాగం అధికారులు ప్రకటించారు.





నిరంతరాయంగా మహాలక్ష్మి హోమం

అన్నవరం దేవస్థానంలో మహాలక్ష్మి హోమాన్ని దేవస్థానం రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. హోమం నిర్వహణ వల్ల భక్తులకు లక్ష్మీకటాక్షంతో పాటు రుణ విమోచన, భూసంబంధ నష్ట వ్యవహారాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. అదే విధంగా గృహ స్థిర నివాసంతో పాటు వ్యాపారాభివృద్ధి పెరుగుతుందని భక్తులు నమ్ముతారు. అందుకే దేవస్థానం అధికారులు ఈ హోమంలో భక్తులకు భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా నిర్వహించాలనుకునే వారికి రూ.1,500 పరోక్షంగా నిర్వహించుకునే వారికి రూ.1,116 రుసుము నిర్ణయించారు.

సత్యదేవుని ప్రసాదం

నాణ్యతా ప్రమాణాల మిశ్రమం

ప్రజాశక్తి-అన్నవరం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యన్నారాయణ స్వామివారి కొండపైన విక్రయించే స్వామి వారి ప్రసాదం తయారీలో అక్కడి అధికారులు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రసాదం తయారు చేసే బూతాది విభాగంలో ప్రతిరోజూ 8 మంది వంట కుక్‌లు, 20 కళాయిల ద్వారా కళాయికి ఉదయం, సాయంత్రం రెండు సార్లు 1,600 కేజీల నుంచి 2వేల కేజీల వరకూ ప్రసాదం తయారు చేస్తున్నారు. బంగి ప్రసాదం కూడా రోజుకు 4 కళాయిల ద్వారా తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన ప్రసాదాన్ని కార్మికులు 150 గ్రాముల చొప్పున ప్యాకింగ్ చేస్తారు. ఈ పాకెట్లను కొండపైన రెండు కౌంటర్లు, కొండదిగువన ఒకటి, బైపాస్‌లో స్వామి వారి నమూనా ఆలయం వద్ద కౌంటర్ ద్వారా విక్రయిస్తారు. స్వామి వారి ప్రసాదం తయారీకి ఉపయోగించే ముడిసరుకు నాణ్యత గల గోధుమలు, సంఘం డైరీ ఆవు నెయ్యి, పంచదారను ఉపయోగిస్తారు. బంగి ప్రసాదం తయారీకి కరాచీ నూక, నెయ్యి



పంచదార వినియోగిస్తారు. కాగా బంగి ప్రసాదం ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వల్ల సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఎక్కువ ప్యాకెట్లు కొనుగోలు చేస్తుంటారు. అందుకే రోజుకు ఈ బంగీ ప్రసాదం 1,500 ప్యాకెట్లు విక్రయాలు జరుగుతాయి. గోధుమ, బంగీ ప్రసాదం ప్యాకెట్లు అపరిమిత సంఖ్యలో తయారు చేసి అందించే యంత్రాంగం దేవస్థానం బూతాది విభాగంలో ఉందని సంబంధిత అధికారి ప్రజాశక్తికి తెలిపారు. గతంలో విఐపి ప్రసాదాలు అందించేవారు. దీనిపై విమర్శలు రావడంతో ప్రస్తుతం భక్తులందరికీ ఒకే ప్రసాదాన్ని అమలు చేసేలా ఇఒ చర్యలు చేపట్టారు. రోజవారీ ప్రసాదం కాకుండా ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి ప్రసాదాన్ని ఎప్పటికప్పుడు తయారు చేసి భక్తులకు అందిస్తున్నారు. దీని వల్ల ప్రసాదంలో నాణ్యత మరింత పెరిగింది. ప్రసాదంలో నాణ్యతా ప్రమాణాలు కూడా మెరుగుపరిచేందుకు ఇఒ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఏడాది బోగం ప్రసాదం ప్యాకెట్లు 1,69,84,871 ప్యాకెట్లను విక్రయించారు. దీని ద్వారా ఈ ఏడాది రూ.33.96 కోట్ల ఆదాయం లభించింది. అలాగే బంగీ ప్రసాదం ప్యాకెట్లు ఈ ఏడాది 4,02,267 విక్రయించారు. వీటి ద్వారా రూ.80,45,340 ఆదాయం దేవస్థానానికి సమకూరింది. ప్రసాదాల విక్రయాల ద్వారా ఈ ఏడాది మొత్తంగా రూ.34,77,42,760 సమకూరింది.



స్వామివారి కల్యాణానికి గోటితలంబ్రాలు

ఈ ఏడాది అన్నవరం సత్యదేవుని కల్యాణంలో గోటి తలంబ్రాలను కొత్తగా ప్రవేశపెట్టారు. ఆలయ కార్య నిర్వాహణాధికరి ఎస్.చంద్రశేఖర్ఆజాద్ చొరవతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కల్యాణోత్సవానికి ముందుగానే దేవుడి మాన్యంలో ప్రకృతి సిద్ధంగా పండించిన ధాన్యాన్ని సేకరించారు. ఈ ధాన్యాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళా భక్తులు ఐదురోజుల పాటు గోటితో ఒలిచి సేకరించారు. వీటిని ముత్యాలతో కలిపి స్వామివారి కల్యాణంలో తలంబ్రాలుగా ఉపయోగించనున్నారు. ఈ ముత్యాల తలంబ్రాలను కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులందరికీ పంపిణీ చేయనున్నారు.